# గ్రామ పంచాయతీ ఆఫీసులో మల్టీపర్పస్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం

## పురుగుమందు సేవించి ఉరేసుకునే ప్రయత్నం ?

## అప్రమత్తమైన సిబ్బందితో తప్పిన ప్రమాదం

**చుంచుపల్లి, జులై 21 (తెలంగాణ వాణి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ఎన్‌కే నగర్ గ్రామ పంచాయతీ ఆఫీసులో మల్టీపర్పస్ ఉద్యోగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్‌కే నగర్ గ్రామ పంచాయతీలో మల్టీపర్పస్ ఉద్యోగిగా పనిచేస్తున్న బుర్ర నిఖిల్‌పై గత కొన్ని రోజులుగా కొందరు పైఅధికారులకు ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురైన నిఖిల్ మంగళవారం పురుగుమందు సేవించాడు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయానికి చేరుకుని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా, అక్కడే ఉన్న సిబ్బంది వెంటనే గమనించి అడ్డుకున్నారు. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉద్యోగిపై వచ్చిన ఫిర్యాదులే ఈ ఘటనకు కారణమా ? లేక తనని ఇబ్బంది పెడుతున్నారనే మనస్థాపంతో ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడ ?మరే ఇతర వ్యక్తిగత కారణాలున్నాయా ? అనే కోణంలో సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.